కొత్త పంచాయతీలకు భవనాలు

- మూడు పంచాయతీ కార్యాలయాలకు భవనాలు మంజూరు
- ఒక్కో భవన నిర్మాణానికి ఉపాధిహామీ నిధులు రూ.20లక్షలు విడుదల
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, ప్రజలు



కమ్యూనిటీ హాలులో కొనసాగుతున్న ధర్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ



అంతమ్మగూడెంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు (ఫైల్)

భూదాన్‌పోచంపల్లి : అసౌకర్యాల మధ్య కొనసాగుతున్న నూతన పంచాయతీల్లో పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం ఇటీవల నిధులు మంజూరు చేసింది. తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం 500 జనాభా కలిగి ఉన్న గిరిజన తండాలు, పల్లెలను 2017లో గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగానే మండలంలో మండలంలోని ధర్మారెడ్డిపల్లి, అంతమ్మగూడెం, రాంలింగంపల్లి, సాయినగర్ మధిర గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అయితే కొత్త గ్రామపంచాయతీలకు సొంత భవనాలు లేక పోవడంతో అధికారులు అప్పటికపుడు ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉన్న కమ్యూనిటీ భవనాలలో తాత్కాలికంగా వసతులు ఏర్పాటు చేసి కార్యాకలాపాలను నిర్వహిస్తున్నారు. నూతన పంచాయతీలకు పక్కా భవనాలు లేక అరకొర సౌకర్యాలతో ఇరుకు గదుల్లో కాలం వెల్లదీస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం కూర్చోడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందిగా మారింది. అంతేకాదు గ్రామపంచాయతీకి సంబంధించి వీధిలైట్లు, వస్తువులు, ఇతర ఫర్నీచర్‌ను భద్రపరిచేందుకు స్టోర్‌రూమ్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నూతన పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో ధర్మారెడ్డిపల్లి, రాంలింగంపల్లి, అంతమ్మగూడెం గ్రామపంచాయతీలకు నూతన భవనాలు నిర్మించేందుకు ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

ఒక్కో పంచాయతీ భవనానికి రూ.20లక్షలు

మొదటివిడతలో ధర్మారెడ్డిపల్లి, రాంలింగంపల్లి, అంతమ్మగూడెం గ్రామపంచాయతీలకు భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో పంచాయతీ భవనానికి రూ. 20లక్షలతో అధునాతన సౌకర్యాలతో నిర్మించనున్నారు. సర్పంచ్, సెక్రటరీలకు వేర్వేరు గదులతో పాటు, వెయిటింగ్ హాలు, లాబీయింగ్, స్టోర్ రూమ్, టాయ్‌లెట్లు నిర్మించనున్నారు. ఇటీవల ధర్మారెడ్డిపల్లి, అంతమ్మగూడెం గ్రామాల్లో భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. 4 నెలల్లోనే పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు తెలుపుతున్నారు. కొత్త జీపీ భవనాలు పూర్తయి అందుబాటులోకి వస్తే పాలకవర్గాల, ప్రజల ఇబ్బందులకు చెక్ పడనుంది.

సంతోషంగా ఉంది



ప్రస్తుతం కమ్యూనిటీ భవనంలో గ్రామపంచాయతీ కార్యాకలాపాలను నిర్వహిస్తున్నాం. అక్కడ సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. అయితే ప్రభుత్వం పక్కా భవనం మంజూరు చేయండ సంతోషంగా ఉంది. ఇటీవలనే మా పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

– వస్పరి పారిజాత మహేశ్, సర్పంచ్, అంతమ్మగూడెం

త్వరలో అందుబాటులోకి తెస్తాం



ధర్మారెడ్డిపల్లి, రాంలింగంపల్లి, అంతమ్మగూడెం గ్రామ పంచాయతీలకు రూ.20 లక్షలతో పక్కా భవనాలు మంజూరయ్యాయి. ప్రస్తుతం పనులు పునాది దశలో ఉన్నాయి. నాలుగు నెలల్లో పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషి చేస్తున్నాం. అలాగే సాయినగర్, గౌసకొండ, పెద్దగూడెం, జగత్‌పల్లి గ్రామపంచాయతీలకు సైతం కొత్త భవనాల కోసం ప్రతిపాదనలు పంపించాం.

– వెంకటేశం, పీఆర్ ఏఈ

ఘనంగా ఉమామహేశ్వర స్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలో నాగినేనిపల్లి గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి దివ్య విమాన రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో మహిళలు మంగళ నీరాజనాలతో హాజరై పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సర్పంచ్ బట్కీరు బీరప్ప, ఉప సర్పంచ్ రామిడి రాంరెడ్డి, వైస్ చైర్మెన్ సాయి రెడ్డి, ఆలయ ముఖ్య సలహాదారులు కొండోజు ఆంజనేయులు, రామిడి జంగా రెడ్డి, బోగ కల్పన వెంకటేష్, ఎడిజర్ల భూపాల్, సల్లా నర్సింహ్మా,చిక్క మణేందర్ దాసు, రామిడి మల్లా రెడ్డి, నర్సింహా రెడ్డి, మలాన పాష, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని శ్రీ భూనీళాదేవి, శ్రీ రంగనాయకస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ భూనీళాదేవి, శ్రీ రంగనాయకస్వామి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణాన్ని జరిపించారు. అనంతరం జగన్మోహన్ చారి సౌజన్యంతో భక్తులకు అన్నదానం చేశారు. ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట బాలమణిసుదర్శన్, ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఉపసర్పంచ్ పర్వతం పరమేశ, సుదర్శన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, అశోక్, అంజయ్య, శంకరయ్య, సంపత్, రామకృష్ణ, నర్సింహా పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాభివృద్ధే తన ధ్యేయమని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ కర్రె వెంకటయ్య అన్నారు. శుక్రవారం మల్లాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రూ. 30 లక్షలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత రూ. 55 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ బాలయ్య, కర్రె బీరుమల్లయ్య, భాస్కర్, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, కర్రె సత్తయ్య, హిమామ్, రాము పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే



కలశస్థాపన పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

బీబీనగర్ : ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని శ్రీ లింగ బస్వేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో పాల్గొని మాట్లాడారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని ఆలయాలకు ఎండోమెంట్ శాఖ నుంచి నిధులు కేటాయించి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంతో ఆలయాలకు పూర్వ వైభవం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గణేష్‌యాదవ్, ఆలయ చైర్మన్ బస్వారెడ్డి, ఈఓ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి, భాగ్యలక్ష్మి, నవనీత, వీణా, గీత, రమ్య పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



భూదాన్‌పోచంపల్లి : కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న రవీందర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుర్వి కాటంరాజు, మండల వైద్యాధికారి యాదగిరి, డాక్టర్ కల్పన, జంగారెడ్డి, భిక్షపతి, సత్తిరెడ్డి, సుర్వి శ్రీనివాస్, పరమేశ్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత పరిశీలించారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన కేతావత్ రఘునందన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.32వేలు, దారావత్ మోతీరామ్‌కు మంజూరైన రూ.16వేల చెక్కును శుక్రవారం సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ సాయిరాం, మాజీ సర్పంచ్ బండి కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల మాధవరెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి, ఎదునోజు రాము, నర్సింహ, రాజారాం, వెంకటేశ్, గోపాల్ పాల్గొన్నారు.

గ్రామాలకు బస్సులు నడపాలని వినతి

రామన్నపేట : మండలంలోని అన్ని గ్రామాలకు బస్సులను నడపాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల జలేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ రీజినల్ మేనేజర్‌కు శివకు వినతిపత్రం అందజేశారు. బస్సులు నడుపకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామన్నారు.

మోడల్‌స్కూల్‌ను మండల కేంద్రానికి మార్చాలని తహసీల్దార్‌కు..

తుర్కపల్లి: మండల కేంద్రంలోని రాంపూర్‌లో గల మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాలలను మండల కేంద్రానికి మార్చాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, మాతయ్య పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి

ఆత్మకూరు(ఎం): ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఆర్టీసీ కృషి చేస్తుందని మోత్కూరు బస్టాండ్ ఆర్టీసీ అధికారి అనంతుల శ్రీనువాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్‌లో విద్యార్థులు, ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు రూట్లో ఎక్స్‌ప్రెస్ బస్సులు మాత్రమే వస్తున్నాయని పల్లె వెలు బస్సులు లేక పోవడంతో ఇబ్బందులు ఎదురుకొంటున్నామని పలువురు తెలిపారు.

నిధులు కేటాయించడం హర్షణీయం

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో భువనగిరి కోట అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షణీయమని వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షుడు కాచరాజు జయప్రకాష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాచరాజు మినీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండలి కార్యదర్శి జానీ మొయినుద్దీన్, ఉపాధ్యక్షుడు షేక్ హమీద్ పాష, సభ్యులు మధు, విజయలక్ష్మీ, శ్రీనివాస్, రమేష్, వైజయంతి పాల్గొన్నారు.

కోతుల బెడదను అరికట్టాలని వినతి

భువనగిరి : మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడదను అరికట్టాలని కోరుతూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహార్ మాట్లాడుతూ.. పట్టణంలో కోతుల బెడద తీవ్రంగా ఉందన్నారు. కోతుల బెడద నుంచి ప్రజలను రక్షించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ పట్టణ కమిటి అధ్యక్షుడు సాయినివాస్, నాయకులు రాకేష్ పాల్గొన్నారు.

మన ఊరు–మన బడి పనులు పూర్తి చేయాలి

సంస్థాన్ నారాయణపురం : మన ఊరు–మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. మండలంలోని జనగాం, కంకణాలగూడెంలో గ్రామాల్లోని పాఠశాలల్లో చేపట్టిన పనులను శుక్రవారం ఆఅమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌చందర్ రెడ్డి, ఎంపీడీఓ రాములు, డీఈ శివకుమార్, సర్పంచ్‌లు కళమ్మ, శైలజ, ధనలక్ష్మీ, సత్యం పాల్గొన్నారు.

ఆర్మీకి ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

ఆత్మకూరు(ఎం): ఆర్మీకి ఎంపికైన మండల కేంద్రానికి చెందిన నాతి మధన్, బొంత రాజు, లోడి రాజులను శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి మల్లేషం పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

భువనగిరి : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనాజీపురం గ్రామంలోని అంగన్‌వాడీకేంద్రంలో సామూహిక సీమంతాలు, అక్షరభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుమతి, అంగన్‌వాడీ టీచర్స్ కుంచం సువర్ణ, శ్రీరామ్ జానకి, ఎఎన్ఎం కస్తూరి, పుష్ప పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జన్నాయకోడె నగేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో 3,5,6 అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జోత్స్న, సూపర్ వైజర్ జ్యోతి, ఏపీఓ పక్కీరయ్య, అంగన్ వాడి టీచర్లు తవిటి జానకి, శ్రీవాణి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పోషణ సభలో గర్భిణులకు మహిళలకు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శోభారాణి, రహీమున్నీసా, లావణ్య, బాలమణి పాల్గొన్నారు.



వలిగొండ : మాట్లాడుతున్న సీడీపీఓ శైలజ

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

వలిగొండ: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ శైలజ అన్నారు. శుక్రవారం మండలంలోని దుప్పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదగోని శోభరాణి, ఎంపీటీసీ అండాలు, సూపర్వైజర్ వాణిశ్రీ, సత్తయ్య, ప్రేమలత, సుగుణ, యాదమ్మ, రాజు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కంకణాగూడెం, జనగాం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలును శుక్రవారం ఎంపీపీ గుత్త ఉమాదేవి, ఎంపీడీఓ రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు.

ఎన్ఎస్‌యూఐ నాయకుల ముందస్తు అరెస్ట్



మోత్కూరు : అరెస్టయిన ఎన్ఎస్‌యూఐ నాయకులు

మోత్కూరు : పోలీస్ నియామకాల్లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన ఎన్ఎస్‌యూఐ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బండారు ప్రశాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీను ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పోలీస్ నియామకాల్లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన ఎన్ఎస్‌యూఐ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్, నాయకులు జినుకల సురేశ్, నల్ల శివసాయి, మహేశ్, ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

భువనగిరి : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో జరిగిన గ్రామ పంచాయతీ కార్మికులు, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 12 నుంచి 28వ తేది వరకు నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీఓ 60 అమలు చేసి కార్మికులకు ఇచ్చే రూ. 15 వేల ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. బందెల భిక్షం అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు సుదాకర్, గణపతిరెడ్డి, దాసరి పాండు, ఈశ్వర్, యాదమ్మ, శ్రీను, సలీం, ఐలయ్య, మనమ్మ, స్వామి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రి హరీశ్‌రావుకు వినతి

వలిగొండ : గొర్రెల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అయోధ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకందారులకు ఆసరా పింఛన్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన శ్రీహరి, దేశబోయిన సూర్యనారాయణ, ఆవుల స్వామి, మారం తిరుపతయ్య, చిరంజీవి, లక్ష్మయ్య స్వామి,శ్రీశైలం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'దళిత బంధు' యూనిట్ల తనిఖీ



అడ్డగూడూరు : దళితబంధు కింద తీసుకున్న ట్రాక్టర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

అడ్డగూడూరు : అడ్డగూడూరు , మోత్కూర్ మండలాల్లో దళిత బంధు పథకం కింద మంజూరైన యూనిట్లను శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ తనిఖీ చేశారు. అడ్డగూడూరు మండలంలోని సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్, ట్రాక్టర్లను, డయాగ్నస్టిక్ సెంటర్‌ను, మోత్కూర్ మండలంలోని ఎంబ్రాయిడరీ షాపు, పీఓపీ షాపు, సెంట్రింగ్ మెటీరియల్ వ్యాపారాలను పరిశీలించారు. ఆయనవెంట మండల స్పెషల్ అధికారి కృష్ణ, పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

కళా తపస్వి విశ్వనాథ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న ప్రజా భారతి సభ్యులు

మోత్కూరు : కళా తపస్వీ, పద్మశ్రీ కె.విశ్వనాథ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మోత్కూరులోని శాఖా గ్రంథాలయం ఆవరణలో విశ్వనాథ్ చిత్రపటానికి ప్రజా భారతి సాహితి, సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు తొర్ర ఉప్పలయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, ప్రజా భారతి మాజీ అధ్యక్ష, కార్యదర్శులు కె.మహేందర్, గుమ్మడవెల్లి వెంకన్న, ప్రతినిధులు గాదె వెంకటేశ్వర్లు, బయ్యని వెంకటేశ్వర్లు, బోళ్ల హన్మంతు, ఎండీ.నిజాం, సజ్జనం మనోహర్ పాల్గొన్నారు.

రేపు సబ్ జూనియర్ జూడో సెలక్షన్స్

మోత్కూరు : ఈ నెల 5న యాదాద్రి భువనగిరి జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ క్యాండెట్ జిల్లా స్థాయి జూడో సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జూడో అసోసియోషన్ జిల్లా కార్యదర్శి బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9908753483, 9949536393నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

భువనగిరి : పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న మైదానం పనులను పరిశీలించారు. ఏ నిధులతో కళాశాల మైదానం అభివృద్ధి చేస్తున్నారో ప్రజలకు తెలియాజేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ప్రమోద్‌కుమార్, రేణుక, నర్సింహ, లక్ష్మి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలి

రామన్నపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. శుక్రవారం రామన్నపేటలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పీసీసీ మెంబర్ సుంకరబోయిన నర్సింహయాదవ్, తాటిపాముల శేఖర్‌గౌడ్, సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దిన్, అయ్యాడపు నర్సిరెడ్డి, క్రిష్ణమూర్తి, మహేశ్వరం అశోక్, సాయిబాబు, లక్ష్మీనర్సు, ఎండీ ఎజాజ్, గురుకు శివ, ఎండీ మహబూబ్‌అలీ, బొడ్డు శంకరయ్య, లింగస్వామి, జానీ, ఇంతియాజ్, యాదయ్య, శేఖర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

వలిగొండ: మండలంలోని వేములకొండ గ్రామ అభివృద్ధికి రూ.1.19కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గుండు సరితకు మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య, సాయిని నాగేష్, జనార్దన్ రెడ్డి, ఆకుల వెంకన్న, శంకరయ్య, పందిరి సారయ్య, మహేందర్, రామలక్ష్మయ్య, దస్తగిరి, మట్టిపల్లి రమేష్, దేవేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల ప్రమేయం తొలగించాలి

భువనగిరి : ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేశారు. కమిటీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చిలుక మారి గణేష్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయం ఉండడంతో వారి పార్టీ అనుచరులకే పథకం ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నయన్నారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో స్వామి, రమేష్, శంకర్, మహేష్, సుగుణ, రాములు, వెంకట్, యాదగిరి, శ్రీనివాస్, పరుశురాములు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణుడికి శుక్రవారం టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వేణు, నరేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన ముత్యాల వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. జాంబవ మహా సేన సభ్యులు శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10,700ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల స్వామి, ముత్యాల దానయ్య, ముత్యాల శివ, లింగయ్య, పర్వతాలు, భీమలింగయ్య, ముస్కు మోహన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని మాదాపూర్ పరిధిలోని కేవ్లాతండాకు చెందిన లావణ్య ఇటీవల మృతి చెందింది. టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గట్టు తేజస్వీ నిఖిల్ శుక్రవారం రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరినాయక్, ఉపసర్పంచ్ సీతరాజు, మంగ్యానాయక్, సోయల్, శ్రీకాంత్, భాను, లక్ష్మన్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న అయిలయ్య

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల మమత రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అంబా బాయి, సిలివేరు బాలరాజు గౌడ్, ఇంజ నరేష్, ఎర్రోళ్ల బాబు, బాలరాజు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సేవలు విస్తృతం చేయాలి

భువనగిరి : జిల్లా వ్యాప్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను విస్తృతం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌కు వచ్చిన ఆయనకు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సభ్యులతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలోవరంగల్ రెడ్ క్రాస్ సోసైటి జిల్లా చైర్మన్ శ్రీనివాస్, జిల్లా చైర్మన్ లక్ష్మీనరింహారెడ్డి, వెంకటేశం, బాలాజీ, అంజయ్య, రాజిరెడ్డి, చారి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

లక్ష్మాపురంలో వైద్యశిబిరం

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు ప్రకాష్, లయన్స్‌క్లబ్ సభ్యులు సూర్యనారాయణ, బి.గోవర్ధనాచారి, నూల పరమేష్, వైద్యసిబ్బంది సునీత, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

నేలపట్లలో డీవీస్ ఆధ్వర్యంలో..

చౌటుప్పల్ : మండలంలోని నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం డీవీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సర్పంచ్ సీహెచ్ వేణుగోపాల్, ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీవీస్ ప్రతినిధులు జి.వెంకటేశ్వర్లు, వి.వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

భువనగిరి : పట్టణంలోని 21వ వార్డులో ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 2.80 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం బస్తీ దవాఖాన పనులు, 11వ వార్డులో జరుగుతున్న పార్కు ప్రహరీ నిర్మాణ పనులు, పెద్ద చెరువు కట్ట వద్ద నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, ఉదయగిరి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పశుసంపదను కాపాడుకోవాలి

చౌటుప్పల్ : రైతులు పశుసంపదను కాపాడుకోవాలని జైకేసారం సర్పంచ్ కొర్పూరి సైదులు, ఎంపీటీసీ శ్రీశైలం అన్నారు. గ్రామంలో శుక్రవారం డీవీస్ పరిశ్రమలో ఆధ్వర్యంలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి పృథ్వీరాజ్, డీవీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

భాషా పండితులకు పదోన్నతి కల్పించాలి

గుండాల : భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని ప్రధానోపాధ్యాయుడు పానుగంటి యాదగిరి అన్నారు. పండిత జేఏసీ పిలుపు మేరకు భాషా పండితులు శుక్రవారం చేపట్టిన నిరసనకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు లు బాలరాజు, జోజప్ప, సంతోష, నాగమణి, శ్రీధర్, శ్రీనివాసులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా సాయికుమార్

భువనగిరి : అంతర్జాయ హక్కుల రక్షణ న్యాయ మండలి ఎస్సీ, ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా భువనగిరి పట్టణానికి చెందిన పోకల సాయికుమార్‌ను నియమిస్తూ శుక్రవారం ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతు సమస్యలపై పోరాడాలి

భువనగిరి : రైతు సమస్యలపై ప్రతిఒక్కరూ పోరాడాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన రైతు హక్కుల సాధన సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లాలోని 17 మండలాల సమితి అధ్యక్షులను ఎన్నుకున్నారు. బత్తుల రాజిరెడ్డి(ఆలేరు), బాల రవి(భువనగిరి), నరసింహ(ఆత్మకూర్), హరబాబు(బీబీనగర్),రాజు(చౌటుప్పల్), నారాయణరెడ్డి(మోత్కూర్), సతీష్(నారాయణపూర్), వసంత(పోచంపల్లి), కరుణాకర్ యాదవ్(రాజాపేట), అంజయ్య(రామన్నపేట),మహేష్(తుర్కపల్లి), రమేష్(వలిగొండ), లక్ష్మయ్య(యాదగిరిగుట్ట), మల్లేష్(గుండాల), రవీందర్‌రెడ్డి(అడ్డగూడూరు), జి స్వామి(మోటకొండూరు), నవీన్‌రెడ్డి (బొమ్మలరామారం) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుర్రం నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజులారెడ్డి, గౌరవ అధ్యక్షుడుప్రేమ్‌సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సబితారెడ్డి, లింగారెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.